మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

గురువారం 14 మార్చి 2024 పేజీలు 8

సంగబండను పూర్తిచేస్తాం

- రైతులందరికీ రైతు భరోసా అమలు చేస్తాం
- 200 యూనిట్ల వరకు బిల్లు కట్టాల్సిన పనిలేదు
- ముందు చూపుతో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం జల యజ్ఞం చేపట్టింది
- కృష్ణ, గోదావరి జలాలను మళ్లించే శక్తి సామర్థ్యాలు, ఆలోచన కలిగిన నాయకుడు ఉత్తంకుమార్ రెడ్డి
- మక్తల్ సభలో డిప్యూటీ సీయం మల్లు భట్టి విక్రమార్క

మక్తల్,మేజర్ న్యూస్: మక్తల్ మండల పరిధిలోని సంగబండ గ్రామంలో రిజర్వాయర్ లెఫ్ట్ లో లెవెల్ కెనాల్ 400 మీటర్ల బండరాయిని తొలగించే కార్యక్రమానికి భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా దీవెన సభకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హాజరై మాట్లాడుతూ వాకిటి శ్రీహరి లాంటి వ్యక్తి మక్తల్ కు దొరకడం అదృష్టం. నిరంతరం మంత్రులను కలుస్తూ మక్తల్ సమస్యలను నెరవేస్తూ నిధులను తీసుకు వస్తున్నారు. ఈ రాష్ట్రంలోని రైతులందరికీ రైతు భరోసా పథకాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తామని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు అన్నారు. కొండలు రాళ్లు, రోడ్లకు, భూస్వాములకు కాకుండా సాగు చేసుకుంటున్న నిరుపేదలకు రైతు భరోసా అందాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం. అందుకే మొదట ఒక్క ఎకరంతో మొదలుపెట్టి మూడు ఎకరాల వరకు రైతులకు నగదు జమ చేశాం తాజాగా 4 ఎకరాల రైతులకు డబ్బులు వేయడం మొదలుపెట్టాం త్వరలోనే మిగిలిన రైతులందరికీ నగదు జమ చేస్తామన్నారు. అర్హత కలిగిన నిరుపేదలు 200 యూనిట్ల వరకు కరెంటు కాల్చుకుంటే బిల్లు కట్టాల్సిన పని లేదన్నారు. ఎవరైనా లబ్ధిదారుల పేర్లు పొరపాటున లిస్టులో రాకపోయినా బిల్లు కట్టాల్సిన పనిలేదని వారిని ఒత్తిడి చేయొద్దని మా అధికారులకు స్పష్టంగా చెప్పినట్టు భట్టి భరోసా ఇచ్చారు. లిస్టులో రాణి అర్హులు యం.పీ.డీ.వో, కార్యాలయానికి

మిగతా 2లో

బిజెపి ఎంపి అభ్యర్థిగా డికె అరుణ

- టికెట్ ఆశించి భంగపడ్డ జితేందర్ రెడ్డి
- మూడోసారి కూడా శాంతి కూమార్‌కు నిరాశే

మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ : ఎప్పుడు ఎప్పుడా అని ఎదురుచూస్తున్న బిజెపి లోక్‌సభ అభ్యర్థుల రెండవ జాబిత ఎట్టకేలకు అధిష్ఠానం ఖరారు చేసింది. బుధవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్రంలో 6గురు అభ్యర్థులను ప్రకటిస్తూ బిజెపి అధిష్టానం రెండవ జాబితాను విడుదల చేసింది. మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గం నుండి పోటీచేసేందుకు మాజీ మంత్రి జాతీయ ఉపాధ్యాక్షురాలు డికె అరుణ పేరు ఖరారు చేసింది. మొదటి జాబితాలో అరుణ పేరు లేకపోవడంతో పార్టీ ఖాడర్‌ల్లో కొంత ఆయోమయం నెలకొంది. రెండవ జాబితాల్లో పేరు రావడంతో కార్యకర్తలు స్పష్టతకు వచ్చారు. ఎంపి ఎన్నికల్లో మహబూబ్‌నగర్ స్థానం నుండి పోటీచేసేందుకు డికె అరుణతో పాటు మాజీ ఎంపి జితేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్‌లు తీవ్ర ప్రయత్నం చేశారు. ఢిల్లీ స్థాలో జరిగిన లాబింగ్ కారణంగా డికె అరుణకు మహిళ కోటకిందనో, లేక సొంత తెలివి తేటలతోనో టికెట్ సంపాదించ గలిగారు. పై ముగ్గురు నాయకుల మధ్య నువ్వా నేనా అనే రీతిలో పోటీ నెలకొనగా పార్టీ అధిష్ఠాన వర్గం డికె అరుణ పేరు ఖరారు చేయడంతో టికెట్ కోసం ఆశించిన మాజీ ఎంపి జితేందర్ రెడ్డికి చుక్కెదురైంది. మరో నాయకుడు బిసి సామాజిక వర్గానికి చెందిన బండారి శాంతి కుమార్‌కు కూడా నిరాషే మిగిలింది. గతంలో రెండు సార్లు ఎంపి టికెట్ వచ్చినట్లే వచ్చి చేజారిపోయింది. ఈ సారి ఖచ్చితంగా టికెట్ వస్తుందని శాంతి కుమార్ గట్టి ప్రయత్నం చేశారు. మరో ప్రక్క బిసి సమాజిక వర్గానికే టికెట్ ఇవ్వాలని పలు బిసి సంఘాల నాయకులు బిజెపి అగ్రనేతలను కోరారు. డికె అరుణ గడిచిన పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి రెండవ స్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. బుధవారం ఆమె జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ దేవాలయాలను సందర్శించి ప్రచారానికి శ్రీకారం చుట్టింది.

ఎమ్మెల్సీగా గెలుపు నాదే

- మేజార్టీ ఓటర్లు మావైపే
- బిఆర్‌యస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్: త్వరలో జరగబోయే స్థానిక సంస్థల శాసన మండలి ఎన్నికల్లో తానే ఎమ్మెల్సీగా గెలుస్తానని ఈ నియోజకవర్గంలో ఓటర్లుగా నమోదైన వారు మేజార్టీ సంఖ్యలో తమ పార్టీవైపే ఉన్నారు అని టిఆర్‌యస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ రెడ్డి అన్నారు. ఎన్ని శక్తులు వచ్చిన తన గెలుపును ఆపలేరు అని విజయ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మేజర్ న్యూస్ ప్రతినిధితో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్పోరేట్ వ్యక్తులకు సీటు కేటాయించింది అని తాను మొదటి నుండి క్రీయశీల రాజకీయాల్లో ఉన్నాను అని పేర్కొన్నారు. స్థానిక సంస్థల నియోజకవర్గంలో ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్లు, ఎంపిలు బిఆర్‌యస్‌లోనే కొనసాగుతున్నారు అన్నారు. నందిగామ మండలానికి చెందిన నవీన్‌రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్‌యస్ ప్రతిష్ఠ కాపాడుకొనేందుకు మాజీ ప్రజా ప్రతినిధులు అందిరితో కలిసి ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు సర్వ శక్తులు ఒడ్డుతున్నారు. తన సేవలను గుర్తించి బిఆర్‌యస్ పార్టీ ఎమ్మెల్సీ టికెట్ కెటాయించింది అని గుర్తు చేశారు. దీనిని సవాలుగా తీసుకుని ఎన్నికల్లో పోరాడుతాను అని తెలిపారు. మొదటి నుండి రాజకీయాల్లో ఉండడంతో పాటు వివిధ సేవా కార్యక్రమాల ద్వారా యువకులను, అన్ని వర్గాల ప్రజలను నవీన్ రెడ్డి తన వైపుకు తిప్పుకున్నారు. ఈ దశలో నవీన్ రెడ్డి సునాయసంగా ఎమ్మెల్సీగా విజయం సాధిస్తారు అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో..

బీజేపీ గెలుపు ఖాయం

- ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో బిజెపి గెలుపు ఖాయమని ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 16వ తేదీన నాగర్‌కర్నూల్‌లో జరగబోయే భారీ బహిరంగ సభకు విచ్చేయుచున్న సందర్భంగా ఈరోజు నాగర్‌కర్నూల్ పట్టణంలో ఏర్పాటు చేసిన సన్నాహాక సమావేశంలో నాగర్‌కర్నూల్ బిజెపి ముఖ్య నాయకులు మరియు నాగర్కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ నాగర్‌కర్నూల్ బహిరంగ సభకు రాబోతున్నారని ఈ భారీ బహిరంగ సభకు నాగర్ కర్నూల్ పార్లమెంటుకు సంబంధించిన ప్రతి గ్రామం నుంచి యువతి యువకులు, మహిళలు, పెద్దలు పెద్ద ఎత్తున జన సమీకరణ చేపట్టాలని, అదేవిధంగా భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన బిజెపి కార్యకర్తలను కోరారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి భారతీయ జనతా పార్టీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో తనని భారీ మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కోరారు. బిజెపిలో పెద్ద ఎత్తున యువకులు ఇతర పార్టీల నాయకులు చేరికలు జరుగుతున్నాయని, దేశంలో మళ్ళీ బీజేపీ రాబోతుందని,ప్రజలు నరేంద్ర మోడీ పాలనా రావాలని కోరుకుంటున్నారని అన్నారు. బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని,రోజురోజుకు ప్రజలలో బిజెపికి విశేషమైన ఆదరణ లభిస్తుందని ఆయన అన్నారు. నాకు అభివృద్ధి చెయ్యాలనే ఆకాంక్ష ఉన్నందుకే ప్రజల సంక్షేమం కోసం బిజెపి తరుపున పోటీ చేస్తున్నానని తెల్చి చెప్పారు. గత 10 సంవత్సరాల నుండి తెలంగాణ అభివృద్ధి కోసం బిజెపి ప్రభుత్వం కోట్లాది రూపాయలను తెలంగాణకు కేటాయించి, రాష్ట్రం అభివృద్ధి చెందేలా కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలో అనేక రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు సంభవించాయని భరత్ అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ను అభివృద్ధి చెయ్యడం కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇప్పటికే కల్వకుర్తి నుండి సోమశిల మీదుగా జాతీయ

మిగతా 2లో

బీజేపీ గెలుపు ఖాయం

(మొదటిపేజీ తరువాయి)

రహదారిని నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని భరత్ గుర్తు చేశారు. నాగర్‌కర్నూల్‌లో బిజెపి అభ్యర్థిని గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని పోతుగంటి భరత్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జాతీయ, రాష్ట్ర, జిల్లా,అసెంబ్లీ, వివిధ మండలాల అధ్యక్షులు,వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బి.సి. స్టడీ సర్కిల్ లో బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

పాలమూరు మెజర్ న్యూస్ : బి.సి. స్టడీ సర్కిల్, మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ ద్వారా హైదరాబాద్ లో బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ లో రెండు నెలల నాన్ రెసిడెన్షియల్ ఫ్రీ ఉచిత శిక్షణ కు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని బి.సి. అభివృద్ధి అధికారిణి ఆర్. ఇందిర, బి.సి. స్టడీ సర్కిల్, మహబూబ్ నగర్ డైరెక్టర్ ఎ. స్వప్న లు సంయుక్తంగా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ మరియు నారాయణపేట జిల్లాలకు చెందిన బి.సి. నిరుద్యోగ అభ్యర్థులు ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని వినియోగించుకోవాలని, అర్హులైన బీ.సీ.(ఎ,బి,డి) అభ్యర్థులు www.tsbc-studycircle.cgg.gov.in అనే వెబ్ సైట్ ద్వారా ఈ నెల 15 నుంచి 25 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ను ఈ నెల 31 న ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో నిర్వగించనున్నట్లు తెలిపారు.వివరములకు 08542293790 లేదా బి.సి. స్టడీ సర్కిల్, మహబూబ్ నగర్, మెట్టుగడ్డ, గవర్నమెంట్ బి.ఎడ్. కళాశాల ప్రాంగణం నందు ఆఫీసు వేళలలో సంప్రదించాలని పేర్కొన్నారు.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రవేశం కొరకు లక్కి డిప్ ద్వారా ఎంపిక

గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్: హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశం కొరకు అర్హులైన దరఖాస్తు దారులను లక్కి డిప్ ద్వారా ఎంపిక చేయబడుతుందని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి బి. సరోజ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో 1 వ తరగతి ప్రవేశం కొరకు అర్హులైన షెడ్యూల్ కులాల విద్యార్థిని, విద్యార్థులు 10 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు ఈ నెల 15న సాయంకాలం 3 గంటలకు ఐ డి ఓ సి కార్యాలయం నందు జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) ముసిని వెంకటేశ్వర్లు గారి చేతుల మీదుగా లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేయబడుతుందని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థినీ, విద్యార్థులందరు హాజరు కాగలరని తెలిపారు.

ఇంటి నిర్మాణానికి చేయూతనందించిన ఉప్పల

కల్వకుర్తి మేజర్ న్యూస్ : మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన సానమోని కృష్ణయ్య ఇంటి నిర్మాణానికి ఉప్పల చాటబుల్ ట్రస్ట్ అధినేత, తలకొండపల్లి జెడ్పిటిసి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో పూర్తి ఇంటి నిర్మాణం చేపట్టారు, ఇందులో భాగంగానే ఇటుకను, సిమెంట్ ,ఇసుక, కంకర, స్టీల్ ను తన అనుచరుల ద్వారా అందించి పై కప్పును వేయించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దారమోని గణేష్ , వట్టేపు కిశోర్ తదితరులు ఉన్నారు.

బూర్గుల రామకృష్ణారావుకు ఘన నివాళి

జడ్చర్ల మేజర్ న్యూస్: హైదరాబాదు రాష్ట్రతొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు జయంతి సందర్భంగా బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పియా చిన్నమ్మ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎటువంటి విద్యా సౌకర్యం లేని కాలంలో డిగ్రీ కళాశాలను డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు పేరుతో ఏర్పాటు చేయడం ద్వారా ఎంతో మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి వివిధ ఉన్నతమైన స్థానాలలో ఉన్నారని గుర్తు చేశారు . వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడుతూ బూర్గుల చేసిన సేవలను కొనియాడారు. పూర్వ విద్యార్థి బి.రవి శంకర్ మాట్లాడుతూ బూర్గులరామకృష్ణారావు పేరుతో వెలసిన కళాశాలలో చదువుకున్న వాళ్ళు ఎంతో అదృష్టవంతులన్నారు. విద్యార్థులు బూర్గు రామకృష్ణారావును ఆదర్శంగాతీసు కోవాలని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంగబండను పూర్తిచేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

వెళ్లి మీ కరెంట్ బిల్లు , తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు అందించి జీరో బిల్లు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తుంది... చేసేదే చెబుతుంది అన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచాం, మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని ప్రారంభించాం. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించాం. ముందే చెప్పాం మొదలు పెట్టామన్నారు. ఇటీవలే భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ముందుచూపుతోనే ఈ రాష్ట్రంలో జలయజ్ఞం కార్యక్రమాన్ని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. అందులో భాగంగానే 70 వేల ఎకరాలకు నీరు అందించే సంగబండ బాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం జరిగిందన్నారు. బండ పగలగొడితే 25 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని స్థానిక ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్ కోరారు. బండ పగిలి గలగల నీరు పారుతుంటే అంతకంటే ఆనందం ఏముంటుందని డిప్యూటీ సీఎం అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి తెలంగాణ తెచ్చుకుంటే గత 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కటి పూర్తి కాలేదన్నారు. పైన రిజర్వాయర్ కింద కాలువలు పూర్తయిన ఒక బండ పగలగొట్ట లేకపోయినా చరిత్ర గత ప్రభుత్వానిది అన్నారు. వారి నిర్లక్ష్యం మూలంగా నీళ్లు లేక పదేళ్లపాటు ఈ ప్రాంత రైతులు పంటలను ఎండబెట్టుకోవాల్సి వచ్చిందన్నారు. కృష్ణ గోదావరి దక్కన్ పీఠభూమి అర్థం చేసుకున్న నాయకుడు జల వనరుల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సుదీర్ఘకాలం పిసిసి అధ్యక్షునిగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన ఉత్తంకుమార్ రెడ్డి కృష్ణ, గోదావరి జలాలను మళ్ళించే శక్తి సామర్థ్యాలను ఆలోచన కలిగిన నాయకుడన్నారు. పాలమూరు ప్రాంతం నుంచి వచ్చిన వ్యక్తి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారని, ఈ ప్రాంతం పై ఆయనకు పూర్తి అవగాహన ఉందన్నారు. పాలమూరు సమస్యలు తెలిసే జూరాల నుంచి మక్తల్ నారాయణపేట కొడంగల్ ప్రాంతాలకు ఎత్తిపోతల ద్వారా కృష్ణ నీళ్లు మళ్లించే కార్యక్రమాన్ని ప్రారంభించారని డిప్యూటీ సీఎం తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పాలమూరు ఎంపీ అభ్యర్థిగా అఖిలభారత కాంగ్రెస్ కమిటీ డాక్టర్ వంశీచందర్ రెడ్డిని ప్రకటించింది. వంశీని లక్ష మెజార్టీతో గెలిపించండి మీకు ఇచ్చిన హామీలన్నిటిని పూర్తిచేసే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. ఇందిరమ్మ రాజ్యం మక్తల్ కు అండగా ఉంటుందన్నారు. వంశీచందర్ రెడ్డి విద్యార్థి యువజన నాయకుడిగా ఎదిగారని తెలిపారు. వంశీ గెలవక ముందే వందల కోట్ల నిధులు పాలమూరుకు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు గెలిచాక ఏ యం.పి చేయని విధంగా వంశీ పని చేస్తాడు అన్న పూర్తి నమ్మకం తనకుందని డిప్యూటీ సీయం తెలిపారు. ఈ ప్రాంతానికి పరిశ్రమలు రావాలి విద్యార్థులు చదువుకోవాలి నిరుద్యోగులకు ఉపాధి దొరకాలి అనే ప్రణాళికలు చేయగలిగిన చదువుకున్న వ్యక్తి వంశీ యం.పీ అయితే ఈ ప్రాంతానికి ఇంతకన్నా ఎక్కువ ఏమీ ఉంటుంది అన్నారు. 33/11కేవీ సబ్ స్టేషన్, దేవరకద్రలో డిగ్రీ కళాశాల వంటి పనులన్నిటిని పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ యం.పీ, అభ్యర్థి వంశీచందర్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, నాగరాజ్ గౌడ్, బికేఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణ రెడ్డి, గోపాల్ రెడ్డి, మక్తల్ మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, పట్టణ అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, బండ్ల లక్ష్మీకాంత్ రెడ్డి,వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ అభ్యర్థిని గెలిపిద్దాం - మోదికి గిఫ్ట్‌గా ఇద్దాం

- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

గద్వాల మేజర్‌న్యూస్: గద్వాల పట్టణంలోని డీకే బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగానే కాదు తెలంగాణాలోనూ మోదీ ప్రభంజనం మొదలైంది. జోగులాంబ అమ్మవారి ఆశీర్వాదంతో రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం అన్ని సర్వేలు బీజేపీకి అనుకులంగానే ఉన్నాయి. కాంగ్రెస్ కు, బిఆరెస్ కు ఓటు వేస్తే మీ ఓటు వృధా అయినట్లే నాగర్ కర్నూల్ అభ్యర్థిని గెలిపిద్దాం–మోదికి గిఫ్ట్‌గా ఇద్దాం. ఇక్కడ బీజేపీ అభ్యర్థి భరత్ ను గెలిపిస్తేనే నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. కేంద్రంతో సంఖ్యత లేకుంటే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బిఆరెస్ మాదిరిగానే అహంకార ధోరణి తో ముందుకు వెళ్తోంది. ఈ దేశంలోని గల్లీ నుంచి ఢిల్లీ వరకు అభివృద్ధి పనులకు నిధులు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వమే, గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల కట్టెలపొయ్యి సమస్య ను ఉజ్వల గ్యాస్ ఇచ్చి పరిష్కరించాం. రైతులకు పెట్టుబడులు, నిరుపేదలకు రేషన్ బియ్యం ఇస్తున్నది మేమే, గత బిఆర్ఎస్ పాలనలో నష్టపోయిన ప్రజలు.. ఇప్పుడు కాంగ్రెస్ మోసపూరిత హామీలతో మోసపోతున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన అరు గ్యారంటీలలో ఏ ఒక్క హామీకూడా అమలు చేయలేదు. కాంగ్రెస్ 90 రోజుల పాలనపై ప్రజల్లో అసంతృప్తి మొదలైంది. 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ ఇప్పుడు 17 ఎంపీ సీట్లు గెలిపిస్తే అరు గ్యారంటీలు అమలు చేస్తామని మరోసారి నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ చెబుతున్నట్లు రాహుల్ కు ప్రధాని అయ్యే స్థాయి లేదు. దేశం అభివృద్ధి కావాలన్నా.. నాగర్ కర్నూల్ అభివృద్ధి కావాలన్నా అక్కడ మోడీని ఇక్కడ భరత్ ను గెలిపించు కోవాలి. ఎంపీ .రాములు కామెంట్స్. మోదీ ఆధ్వర్యంలోనే ఈ దేశ అభివృద్ధి సాధ్యం. భరత్ కు రెండు సార్లు జడ్పీ చైర్మన్ గా అవకాశం వచ్చిన కుట్ర పూరితంగా అడ్డుకున్నారు. ఆర్టికల్ 370 రద్దు లో పార్లమెంట్ మోదీ టీమ్ లో నేను ఉండటం నా అదృష్టం. మోదీ పరిపాలనా దక్షతో భారత్ ఆర్థిక ప్రగతి ప్రపంచంలోనే ఊహించని విధంగా పెరిగింది. గత 30 ఏళ్లుగా రాజకీయలో ఉన్న తనపై నమ్మి నా కొడుకు భరత్ కు ఎంపీ గా అవకాశం ఇచ్చిన బీజేపీ అధిష్టానానికి సహకరించిన అరుణమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు. నాగర్‌కర్నూల్ అభివృద్ధి కోసం అన్ని విధాలుగా కృషి చేస్తాం. నాగారకర్నూల్ పరిధిలో రైల్వే లైన్ లు సాధ్యమైనంత వరకు కృషి చేస్తాం. ఈ ప్రాంతానికి ఏ అవసరం ఉన్నా పరిష్కరిస్తాం అని మాట ఇస్తున్నాం. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, వనపర్తి లోక్నాథ్ రెడ్డి, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, బిజెపి రాష్ట్ర నాయకులు, రఘునందన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, సుధాకర్ రావు, మరియు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు భూత్ సభ్యులు వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్లో మోడ్రన్ ధోభీఘాట్‌ను నిర్మించాలి

- నడిమింటి శ్రీనివాస్ తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

- రాష్ట్ర వ్యాప్తంగా 141 ఆధునిక ధోభీఘాట్ల పనులను ప్రారంభించాలి-గోపి రజక

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: నాగర్‌కర్నూలు జిల్లాకేంద్రంలోని హన్మన్ మందిరంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు గోవిందు బాలస్వామి, అధ్యక్షులు కొత్ర మల్లేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి నేషనల్ ధోభీ రిజర్వేషన్ సంఘ్ జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరై మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం మోడ్రన్ ధోభీ ఘాట్లు రాష్ట్ర వ్యాప్తంగా 141 మున్సిపాలిటీలలో ఒక్కొక్క ధోభీఘాట్ కు 2 కోట్ల చొప్పున నిధులు కేటాయించడం జరిగిందని దానిలో భాగంగానే నాగర్ కర్నూలు మున్సిపాలిటీకి కూడా 2 కోట్లు నిధులు కేటాయించినప్పటికి నేటికీ నిర్మాణ పనులు చేపట్టకపోవడం దురదృష్టకరమని వారన్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం స్పందించి పనులు ప్రారంభించాలని కోరారు. నాగర్ కర్నూలు మండల అధ్యక్షులు కొత్ర మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ,ఉపాధి అవకాశాలు లేక వలసలు వెళ్తున్న జిల్లా నాగర్ కర్నూలు .రజక కులస్తులు వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న వృత్తిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించే దానిలో భాగంగా ప్రభుత్వం మోడ్రన్ ధోభీఘాట్ లను తక్షణమే నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుంకరి బాలకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరాజుల ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి గున్న సురేష్,మండల ప్రధాన కార్యదర్శి కానుగుల మల్లేష్, పట్టణ అధ్యక్షులు కుట్ర శివశంకర్,పట్టణ కార్యదర్శి కొత్ర దినేష్ ,పాలకొండ నర్సిములు, గున్న ముత్యాలు,ఆవంచ శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

వత్తుగుండ్లలో నీటి సమస్య పై స్పేషల్ డ్రైవ్ నిర్వహించిన ఎంపీడీవో శ్రీధర్

దామరగిద్ద మేజర్‌న్యూస్: మండలపరిధిలోని వత్తు గుండ్ల గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీధర్ ఎంపిఓ ఉదయ్, స్పెషల్ ఆఫీసర్ నారాయణరావు గ్రామంలో పైఫ్ లైన్ లీకేజీ కొన్ని ఏరియాల్లో నీళ్ళు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రామస్తుడు ఆర్. నర్సింహ గత వారం రోజుల కిందట అధికారులు దృష్టికి తీసుకెళ్లారు ఈ విషయమై అధికారులు గ్రామంలో బుధవారం స్పెషల్ డ్రైవ్ చేస్తూ తక్షణమే అట్టి మంచి నీటి సమస్య పరిష్కారం చేస్తామని చెప్పడం జరిగింది కార్యక్రమంలో గ్రామ పంచాయితి కార్యదర్శి హన్మంతు నాయక్ వాటర్ మెన్ వెంకటేశ్ పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

కొత్తపల్లి మేజర్ న్యూస్ : కొత్తపల్లి మండల కేంద్రంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఉపాధ్యాయులుగా మరి తోటి విద్యార్థులకు చక్కగా పాటలు బోధించారు. డి ఈ ఓ గా సాయికుమార్, ఎంఈఓ ఏ శిరీష, హెచ్.ఎం గా అశ్విని, ఉపాధ్యాయులుగా కృష్ణవేణి, దీక్ష, శ్రీకాంత్,మేనక, శ్రీజ, కల్పన, శ్రీవాణి, నందిని వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బిచ్చయ్య గౌడ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

ఇటిక్యాల మేజర్ న్యూస్ : జోగులమ్మ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన 6 గ్యారెంటీల పథకాలలో చెప్పిన మాటప్రకారం ఇచ్చిన మాటప్రకారం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డా. ఎస్ఏ సంపత్ కుమార్‌కి ఎర్రవల్లి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి సర్పంచ్ జోగుల రవి జోగులాంబ గద్వాల జిల్లా జనరల్ సెక్రెటరీ సెల్ షాప్ మద్దిలేటి ఉమ్మడి ఇటిక్యాల మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొండపేట నర్సింలు ఇటిక్యాల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్ కుమార్ బజారి రాజు అంజి రవి రాంప్రసాద్ పాల్గొన్నారు.

జిల్లా కార్యవర్గ సభ్యునిగా అఖిల్ అహ్మద్, ఎస్జిటి మల్లారెడ్డిపల్లి

నవాబ్‌పేట మేజర్‌న్యూస్: పీఆర్టీయు తెలంగాణ ఉపాద్యాయుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడుగా మల్లారెడ్డి పల్లి పాఠశాల ఉపాధ్యాయుడు అఖిల్ అహ్మద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకున్నందుకు మండల అధ్యక్ష కార్యదర్శులు శ్యాంసుందర్ రెడ్డి, నసీర్ అహ్మద్ లకు కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ హర్షవర్ధన్ రెడ్డిని తెలిసి తెలియని అవగాహన లోపంతో కొందరు నాయకులు విమర్శించడం సహించరానిదని, అలాంటివారు వాట్సాప్‌లో వాదనలు మాని వాస్తవాలను సమీక్షించుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపతి సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా తొలితెలుగు కవయిత్రి మొల్లమాంబ 584 జయంతి వేడుకలు

మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్: తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను బుధవారం పట్టణంలోని పద్మావతి కాలనీ విగ్రహం దగ్గర జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగన్న మాట్లాడుతూ మల్లమాం బ విగ్రహానికి సహాయ సహకారాలు అందించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. రామాయణాన్ని తెలుగులో అతి సులభతరంగా అనువదించి అందరికీ సుపరిచితురాలు అయిన మొల్ల జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. మొల్ల రచన శైలి చాలా సులభతరంగా సరళమైనదిగా ఉంటుందన్నారు తాళ్లపాక అన్నమయ్య భార్య తాళ్లపాక తిమ్మక్క తర్వాత చెప్పుకోదగిన రెండవ తెలుగు కవయిత్రి మొల్ల అని ఆయన అన్నారు. 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి మొల్ల తెలుగులో తను రాసిన రామాయణం మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందిందన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలకు ఏర్పాటు చేసినట్లుగా కుమ్మరి సంఘానికి సంబంధించి కార్పోరేషన్ ఏర్పాటుకు సహకరించాలని, కుమ్మరులు ఆర్థికంగా, ఉపాధి పరంగా నిలదొక్కుకునేందుకు అధునాతన మిషన్ల కొరకు సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వాన్నిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ, మొల్ల ఏ విధమైన సాంప్రదాయ విద్యను అభ్యసించలేదని తన సహజ పాండిత్యమునకు ఆ దేవుడే కారణమని మొల్ల చాలా సందర్భాల్లో చెప్పిందన్నారు. స్థానిక కౌన్సిలర్ కట్ట రవికిషన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి స్త్రీ మొల్లను ఆదర్శంగా తీసుకొని, అన్ని వేళలా ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల కౌన్సిలర్ లతా, కౌన్సిలర్ నవనీత కొండలు, గౌరవ అధ్యక్షులు రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి ఎల్లప్ప, కోశాధికారి రవి శేఖర్, మహబూబ్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు నాగప్ప, పట్టణ అధ్యక్షులు మాసయ్య, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, నర్సప్ప, బాలరాజ్ బాలచందర్, వెంకటయ్య ,డీలర్ రాజు, మహబూబ్నగర్ రూలర్ మండల అధ్యక్షుడు రాఘవేందర్, హన్వాడ మండల అధ్యక్షుడు అచ్చన్న, జడ్చర్ల నియోజకవర్గ అధ్యక్షులు కిరణ్, ప్రధాన కార్యదర్శి గోపాల్, కోశాధికారి బాలరాజు జడ్చర్ల యూత్ అధ్యక్షులు రవితేజ, జడ్చర్ల మండల అధ్యక్షులు శివ దర్శన్, కోశాధికారి రమేష్, రాజాపూర్ మండల అధ్యక్షులు వెంకట్, నవపేట్ మండల్ ప్రధాన కార్యదర్శి సుధాకర్,మూసాపేట్ మండల అధ్యక్షుడు బాలచందర్, అధ్యక్షులు రామచంద్రయ్య, కోయిలకొండ మండల ప్రధాన కార్యదర్శి సత్యం, సంఘ పెద్దలు కుల బంధువులు పాల్గొన్నారు.

గణితలకువలను నిత్యజీవితంలో దోహదపడతాయి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్: ఎం.వి.ఎస్ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయస్థాయి గణిత సదస్సు గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే పద్మావతి, ముఖ్యఅతిథిగా డాక్టర్ కే రాజకుమార్ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ పాలమూరు యూనివర్సిటీ, ముఖ్యవక్తగా డాక్టర్ జి.ఎల్ రెడ్డి సెంట్రల్ యూనివర్సిటీ నుండి మరో వక్త డాక్టర్ ఫణీంద్ర డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ పద్మావతి డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ, గణిత శాస్త్రం యొక్క అనువర్తనాలు వివిధ రంగాల్లో ఎలా ఉపయోగపడతాయో వివరించారు. ముఖ్య అతిథి డాక్టర్ కే.రాజ్ కుమార్ మాట్లాడుతూ, గణిత శాస్త్రం యొక్క అనువర్తనాలు వైద్యరంగంలో ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. డాక్టర్ జి.ఎల్ రెడ్డి మాట్లాడుతూ, గణిత శాస్త్రం యొక్క అనువర్తనాలు వ్యాపారంగంలో మరియు నిత్య నిత్య జీవితంలో ఎలా ఉపయోగిస్తామో వివరించడం జరిగింది. డాక్టర్ ఫణీంద్ర మాట్లాడుతూ, గణితం యొక్క అనువర్తనాలు వివిధ సబ్జెక్టులలో సమీకరణరూపంలో ఇలా ఉపయోగపడతాయో, విద్యార్థులకు గణితం పట్ల అవగాహన కలిగించారు. అతిథి డాక్టర్ మధుసూదన్ రెడ్డి ఓఎస్‌డి పాలమూరు విశ్వవిద్యాలయం మాట్లాడుతూ, గణితమే అనువర్తనాలు వివిధ రంగాల్లో వివిధ సబ్జెక్టులలో ఎలా ఉపయోగిస్తారో వివరించారు. కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ పి రాములు మాట్లాడుతూ, ఈ సెమినార్ లో 84 పేపర్లు వచ్చాయని అందులో 20 పేపర్లు ప్రజెంటేషన్ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యనారాయణ గౌడ్, అకాడమిక్ కోఆర్డినేటర్ ఈశ్వరయ్య, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ హరిప్రసాద్, కో కన్వీనర్స్ డాక్టర్ నిరంజన్ గౌడ్, ఎండి ఇంతియాజ్, నిర్వహణ కమిటీ సభ్యులు డీజే మురళి కాంత్, మాధవి లత, రాఘవేంద్ర కుమార్, అత్తర్ హుస్సేన్ వివిధ విభాగాతిపతులు పాల్గొన్నారు.

16న జాతీయ లోక్‌అదాలత్

గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్: ఈనెల 16న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని కక్షిదారులందరూ అధిక సంఖ్యలో పాల్గొని తమ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ కె. కుశ తెలిపారు. బుధవారం జిల్లా కోర్టులోని తన చాంబర్లో ఆయన మాట్లాడుతూ, 2024 లో మొదటిసారిగా జాతీయలోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో దాదాపు 6000 కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించనున్నట్లు ఆయన తెలియజేశారు. గతంలో కూడా 6020 కేసులను పరిష్కరించడం జరిగిందని ఆయన గుర్తు చేస్తూ, అదే స్ఫూర్తితో ఈసారి కూడా కేసుల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కక్షిదారుల సౌకర్యార్థం గద్వాల జిల్లా కోర్టు ప్రాంగణంలో మూడు బెంచీలను, అలంపూర్ కోర్టు ఆవరణలో ఒక బెంచిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీసు, రెవెన్యూ, బార్ అసోసియేషన్, ప్రాసిక్యూషన్, ఇన్సూరెన్స్ బ్యాంకు సమస్యలతో పాటు కంపెనీల సమస్యలు, భూ సేకరణ లాంటి సమస్యలను రాజీవ్ మార్గం ద్వారా కేసులను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈనెల 16న (శనివారం) ఉదయం 10:00 నుండి సాయంత్రం 7:00 గంటల వరకు జాతీయ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కక్షిదారులు తమ కేసుల పరిష్కారం కోసం ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

సెమీకండక్టర్ల శంకుస్థాపనలో పాల్గొన్న ఎన్టీఆర్ కళాశాల విద్యార్థినిలు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సెమి కండక్టర్లకు కేంద్రంగా మారడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాలలో ఒక ప్రత్యేక రోజు ఇండియా టెకాడే చిప్స్ ఫర్ వికసిద్భారత్ కార్యక్రమంలో బుధవారం ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భారత దేశ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, భారత దేశంలో సెమీ కండక్టర్స్ మరియు ప్రదర్శన తయారీ పర్యావరణ వ్యవస్థల అభివృద్ధి లక్ష్యంతో దాదాపు 1.25 లక్షల కోట్ల విలువైన మూడు సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. గ్లోబల్ సెమీ కండక్టర్ పరిశ్రమలో భారతదేశానికి నాయకత్వం వహించడానికి ఎండ్ టు ఎండ్ సెమీ కండక్టర్ ఎకో సిస్టంను రూపొందించడానికి భారత సెమీ కండక్టర్ మిషన్ ను భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ చొరవ దేశంలోని యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ, భారతదేశం యొక్క టెకాడే విజన్ భారతదేశం యొక్క సెమీ కండక్టర్ మిషన్ మరియు ఆవిష్కరణల ద్వారా వికసిద్భారత్ 2047 ని సాధించడానికి ఇదొక మార్గం అంటూ భారతదేశం యొక్క టీకాడే స్థిరమైన అభివృద్ధిని నిర్ధారించడానికి కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించడానికి జీవన నాణ్యతను పెంపొందించడానికి మరియు గ్లోబల్ టెక్నాలజీ ల్యాండ్ స్కేప్‌లో బలమైన ఉనికిని నెలకొల్పడానికి డిజిటల్ యుగాన్ని స్వీకరించడానికి భారతదేశం యొక్క అంకిత భావాన్ని సూచిస్తుందని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు టెక్ పట్ల మక్కువ కలిగిన ఎన్టీఆర్ కళాశాల విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ

ఉట్నూర్ మేజర్‌న్యూస్: మండలం కేద్రంలోనీ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నిడుగుర్తిలో నేడు స్వపరిపాలన దినోత్సవం నిర్వహించడంతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొనడం జరిగింది. విద్యార్థులు కలెక్టర్ గా,డి,ఇ, ఓ,గా, యం,ఇ,ఓగా, ఉపాధ్యాయులుగా మారడంతో పాఠశాల కొత్త రూపం సంతరించుకొంది. విద్యార్థులు నూతన అలంకరణలతో పాఠ్య ప్రణాళి కలతో, చిత్ర పటాలు ఉపయోగించి విద్యార్థులు ఆకట్టుకునెట్లు బోధన చేయడం జరిగింది. కృష్ణార్జున కలెక్టర్‌గా, %ణవశీ%గా మల్లిఖార్జున్, %వీజుూ%గా అలౌకిత ఆకట్టుకోవడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయ వృత్తి పైన అవగాహన, ఆసక్తి కల్పించడంలో భాగంగా పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది దీని ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో ఉపాధ్యాయ వృత్తి చేపట్టుటకు ఇక్కడి నుండే మార్గదర్శనం ఏర్పడుతుందని, తరగతి గదిలో ఉపాధ్యాయుల పనితీరు ఎలా ఉంటుందో అవగతం చేసుకుంటారు అని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

- రక్తదానం చేసిన 57 మంది దాతలు

జడ్చర్ల మేజర్‌న్యూస్: కావేరమ్మపేట గణేష్‌యూత్ సేనసభ్యులు, బంగారు మైసమ్మ దేవాలయం కమిటీ కార్యవర్గ సభ్యుడు గోనెల సత్యనారాయణ జ్ఞాపకార్థం బుధవారం నిర్వహించిన రక్తదాన శిభిరం విజయవంతం అయింది. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట గ్రంథాలయం ఎదురుగా ఆటో చౌరస్తాలో సత్యనారాయణ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సహకారంతో ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో 57 మంది రక్తదాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మి, నాయకులు బుక్క వెంకటేశం, గుండు చంద్రమౌళి, సాగర్, జగదీష్ చారి, కౌన్సిలర్లు కుమ్మరి రాజు, విజయ్, రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, గోనెల సత్యం మిత్ర బృందం పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

జడ్చర్ల మేజర్‌న్యూస్: ఎన్‌జిసి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సైన్స్ మ్యూజియంలో మంగళవారం నిర్వహించిన వేస్ట్‌టూ వెల్త్ కార్యక్రమంలో కోడ్గల్ జడ్పీ హెచ్ ఎస్ విద్యార్థులు రూపొందించిన ఆవిష్కరణ ప్రథమ స్థానం దక్కించుకుంది. ప్లాస్టిక్ కాలుష్యం, పరిష్కార మార్గాలు, పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులు రూపొందిన ఆవిష్కరణనకు బహుమతి లభించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్ : జిల్లా కేంద్రంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో నాయకులు లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, కౌన్సిలర్ లక్ష్మీరవి యాదవ్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నందిమల్ల చంద్రమౌళి, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువుతోపాటు ఆర్థిక అక్షరాస్యత కూడా చాలా ముఖ్యం

: డీఈఓ అబ్దుల్ ఘని

నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్: ఆర్.బి.ఐ వారి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, నినాదం మరియు చిత్రలేఖన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జరిగింది. వ్యాసరచన విభాగంలో దివ్యలక్ష్మి, సాంఘిక సంక్షేమ పాఠశాల ఉట్నూర్ నినాదం విభాగంలో వెంకటేశ్వరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కన్మనూర్ పోస్టర్ చిత్రలేఖనం విభాగంలో స్పందన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కన్మనూర్ విజేతలుగా నిలిచారు. జిల్లా స్థాయిలో వ్యాసరచనలో 56 మంది, నినాదం విభాగంలో 58 మంది,చిత్రలేఖనం విభాగంలో 45 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు డీఈఓ తెలిపారూ.ఎల్ డీ ఎమ్ విజయ కుమార్ మరియు డీ ఈ ఓ అబ్దుల్ ఘని గారి చేతుల మీదుగా విజేతలకు 2000 నగదు బహుమతి మరియు ప్రశంసపత్రం అందించారు. విద్యార్థులకు చదువుతోపాటు ఆర్థిక శ్రావలంబన ఆర్థిక క్రమశిక్షణ యొక్క అవసరాన్ని నొక్కి చెప్పుతూ ఇటువంటి కార్యక్రమాలు ఆర్బీఐ ద్వారా నిర్వహించడం అభినందనీయమని విద్యార్థులకు రాబోయే విద్యాసంస్థల్లో తప్పనిసరిగా నెలకు ఒక వర్క్ షాప్ ను నిర్వహించేలా స్థానిక బ్యాంకులను ప్రోత్సహించాలని కోరారు.డిజిటల్ పేమెంట్స్ తప్పనిసరి అయిన ఈ శకంలో విద్యార్థులు తాము నేర్చుకున్న అంశాలను పలుకూరితో పంచుకోవడం ద్వారా ఆర్థిక క్రమశిక్షణను అలవడుటలో సహా సమన్వయకర్తలుగా ఉంటారని తప్పనిసరిగా విద్యార్థులకు ఆయా అంశాల్లో శిక్షణ ఇవ్వాలని అన్నారు. బహుమతి ప్రధానోత్సవం లో విద్యాసాగర్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పద్మశాలీల చిరకాల కోరిక నెరవేరింది - జిల్లా అధ్యక్షులు అప్పం అనంత రాములు

మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్: పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన మహబూబ్ నగర్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు అప్పం అనంత రాములు మహబూబ్ నగర్ జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజు స్థానిక శివ మార్కండేయ దేవాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు అప్పం అనంత రాములు మాట్లాడుతూ పద్మశాలీల చిరకాల కోరిక పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ రేవంత్ రెడ్డికి చేనేత శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావుకి బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళికి జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుపై మహబూబ్ నగర్ పద్మశాలీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు ఉన్న కార్పొరేషన్లు కేవలం చేనేత ఆధారంగా ఉన్న పద్మశాలి కుటుంబాలకు మాత్రమే అందుబాటులో ఉండేవి పద్మశాలి జనాభాలో అత్యధిక శాతం వృత్తి వెలుపల ఉన్నారు వారి సంక్షేమం మరియు అభివృద్ధి కోసం పలు చర్యలు తీసుకోవాల్సిందిగా గత ప్రభుత్వాలను అభ్యర్థిస్తూ వచ్చాము. ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వృత్తి వెలుపల ఉన్న పద్మశాలీల ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధి కొరకు పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం.ఈ కార్పొరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 30 లక్షల మంది పద్మశాలీలకు ఒక భరోసాగా పనిచేస్తుందని విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నాము. అలాగే చేనేత కార్మికులకు కూడా చేయూతనిస్తూ ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము. ఇట్టి కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు అప్పం అనంత రాములు, బిజ్జా శంకర్, సూర ప్రతాప్, కొంగరి సత్యనారాయణ, పల్నాటి బాలరాజ్, జన్ను వెంకటేష్, కె.సుకుమార్, డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, కోడి రాజశేఖర్, కొంగరి వెంకటేష్ , కిషోర్, దాసు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ రంగం సెమికండక్టర్స్‌తో ముడి పడి ఉంది - ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్: పాలమూరు యూనివర్సిటీ లో లైబ్రరీ ఆడిటోరియం లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్క్రీన్ లలో బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వర్చ్యువల్ ద్వారా సెమీ కండక్టర్స్ ఫాబ్రికేషన్ ఫెసిలిటీస్ శిలాఫలకం ప్రారంభ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. మోడీ మాట్లాడుతూ ఈరోజు సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గరోజని, సెమికండక్టర్స్ తయారీ పరిశ్రమలను దోలేరా స్పెషల్ఇన్వెస్ట్మెంట్ రీజియన్ (డిఎస్ఐఆర్)ను గుజరాత్‌లో అవుట్ సోర్స్ సెమికండక్టర్స్ అసెంబ్లీ అండ్ టెస్ట్ (ఓఎస్ఏటి) ను అస్సాం మరియు సానంద్, గుజరాత్ స్థాపించడం తో ప్రపంచం లో అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిచామని, నేటి యుగం లో సెమీ కండక్టర్ ఉపయోగించని ఎలక్ట్రానిక్ పరికరం ఉండదని, రోజు వారి జీవితం లో ముఖ్య భాగం అయ్యాయని, ఈ చిప్ కొరత కారణంగా ఆటోమొబైల్ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదురుకున్నదని, ఈ పరిశ్రమల తో ఆ కష్టాలు తిరి, డిజిటల్ రంగం పురోగతి చెందుతుందని, సెమీ కండక్టర్స్ తయారీ కోసం 1.25 లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించామని అన్నారు.అనంతరం ఉపకులపతి ప్రొ లక్ష్మి కాంత్ రాథోడ్ మాట్లాడుతూ, భారతదేశం సాంకేతిక రంగం లో అభివృద్ధి చెందుతుందని,యువత అవకాశాలను అందిపుచుకొని భారత దేశ అభివృద్ధి లో అందరు భాగస్వాములు కావాలన్నారు.ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం లో ఇంచార్జి రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి, వివిధ కాలేజీ ల ప్రిన్సిపాల్స్ డా చంద్రకిరణ్, డా .ఎ. భాస్కర్, డా బషీర్ అహ్మద్, పరీక్షల నియంత్రణ అధికారి డా రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా కృష్ణయ్య,వివిధ డిపార్ట్మెంట్ల విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతరులు,విద్యార్థులు సంఖ్యలో పాల్గొన్నారు.

వనపర్తి మునిసిపల్ నిధుల ఖర్చుపై తెలంగాణ లోకాయుక్తకు ఫిర్యాదు

వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ : వనపర్తి మునిసిపల్ తరపున ఖర్చు చేసిన నిధులపై విచారణ కోసం లోకాయుక్తకు పిర్యాదు చేసినందుకు ఈ నెల 13 న రాష్ట్ర తెలంగాణ లోకాయుక్త ముందు హాజరు కావాలని తెలంగాణ లోకయుక్త వారు నోటీస్ జారీ చేశారు. 13వ తేదీ బుధవారం తెలంగాణ రాష్ట్రంలో లోకాయుక్త ముందు విచారణ ఉంది. మున్సిపల్ కమిషనర్ సరిగ్గా నివేదిక ఇవ్వనందుకు, కమిషనర్ మున్సిపల్ తీరుపై ఫిర్యాదు దారుడు మండ్ల దేవన్ననాయుడు విచారణకు హాజరయ్యారు. వనపర్తిలోని మున్సిపాలిటీ తెలంగాణ మున్సిపల్ పాలన శాఖ అదనపు డైరెక్టర్ దాసరి జాన సంసన్ ద్వారా రీజినల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి లోకాయుక్తకు పంపిన విచారణ నివేదికలో వాస్తవాలు లేవు. తప్పుడు నివేదిక పంపారు. నివేదికలో 4వ పేరలోని 1వంశంలో వనపర్తి అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన 2021-22 పది పనులు 244,74 లక్షలు, 2022 -23 సంవత్సరంలో34 పనులకు (734.00 లక్షలు) , పట్టణ ప్రగతి డీఎంఎఫ్టీ, 14 వ ఆర్థిక సంఘం, ఎస్ సి, గ్రాండ్స్ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్‌కు సంబంధించిన పరిపాలన అనుమతి టెండర్లు నిర్వహించిన విధానం తేదీ ఎండీ రికార్డ్ చేసిన అధికారుల పేర్లు డబ్బులు చెల్లించిన విధానం వివరాలు తెలుపలేదు. మున్సిపాలిటీకి స్విపింగ్ మిషన్ కొనుగోలులో అక్రమాలు జరిగాయి. 65 లక్షల 14వ ఫైనాన్స్ గ్రాడ్స్ చెల్లించినట్లు తెలిపారు. కానీ స్విపింగ్ మిషన్ ఉపయోగించడం బంద్ చేశారు. కొనుగోలు చేసిన మిషన్ రిపేర్ లో ఉన్నట్లు తెలిపారు. మున్సిపల్ ట్రాక్టర్, జెసిబిలు, వాటర్ ట్యాంకర్లు అన్ని వాహనాలు డీజిల్, పెట్రోల్ వాడినందుకు, రూ. 89,55,807 చెల్లించినట్లు తెలిపారు. అన్ని రకాల వాహనాల నెంబర్లు తేదీలు వారిగా వివరాలు తెలపలేదు. అనుమతి లేని మినీ ఫంక్షన్ హాల్స్, అనుమతి లేని ఆరు రియల్ ఎస్టేట్ వారి లే అవుట్స్ వివరాలు పేర్లు తెలపలేదు. సమాచారం అడిగితే తప్పుడు సమాచారం ఇచ్చారు. తాను అడిగిన సమాచారం ఇవ్వకపోవడంతో తగిన న్యాయం జరగలేదు. సమాచార హక్కు చట్టం 2005 కు తూట్లు పొడుస్తూ, తప్పుడు సమాచారం ఇచ్చిన వనపర్తి మున్సిపల్ కమిషనర్ పై కోర్టుకు, రాష్ట్ర గవర్నర్ కు ఫిర్యాదు చేస్తానని మండ్ల దేవన్ననాయుడు అన్నారు.

అక్రమ వెంచర్లు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవు

- మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్

కల్వకుర్తి మేజర్‌న్యూస్: కల్వకుర్తి మున్సిపాలిటీలో అక్రమ వెంచర్లు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ హెచ్చరించారు. బుధ వారం పట్టణంలోని కురుమిద్ద రోడ్ లో గల సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ వెనుక భాగంలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన సర్వేనెంబర్ 746/ఈ/1 వెంచర్‌ను కమిషనర్, టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి పరిశీలించారు, ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అక్రమ వెంచర్ల ఏర్పాటు సహించేది లేదని, మరోసారి ప్రజలను మోసం చేయొద్దని రియల్ వ్యాపారులకు హెచ్చరించారు, మున్సిపల్ నుండి అనుమతులు పొందిన వెంచర్ల లోనే కొనుగోలు చేయాలని ప్రజలకు సూచించారు, కమిషనర్ వెంట టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్స్ శ్రీధర్ రావు, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు శ్రీనివాసులు

మహమ్మదాబాద్ మేజర్‌న్యూస్: మహమ్మదాబాద్ మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు ఎంపికయ్యారు సూర్యాపేటలో జరిగిన 33వ రాష్ట్రస్థాయి కబడ్డీ సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో ప్రతిభ చూపినందుకు జాతీయస్థాయికి ఎంపికైనట్లు నిర్వాహకులు బుధవారం సమాచారం అందించారని తెలిపారు. ఈనెల 16.17.18 తేదీలలో బీహార్ లో జరిగే జాతీయ స్థాయికి కబడ్డీ పోటీలలో పాల్గొననున్నట్లు వివరించారు హర్షం వ్యక్తం చేసిన చౌదర్పల్లి సుంకిరెడ్డి సతీష్ రెడ్డి. సుంకిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. మాట్లాడుతూ గ్రామానికి చెందిన శ్రీనివాసులు జాతీయ స్థాయికి ఎంపిక అయినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు గ్రామంలో శ్రీనివాసులు ను ఆదర్శంగా తీసుకొని క్రీడారంగంలో విద్యార్థుల ను రాణించాలని అన్నారు.

జాతీయ సమైక్యత క్యాంపుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఎంపిక

వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో–ఎడ్యుకేషన్) వనపర్తి లోని ఎన్ఎస్ఎస్ యూనిట్ 2, 4 కు చెందిన ఇద్దరు వాలంటీర్స్ కేతావత్ సురేష్, సాయికుమార్ కర్ణాటకలోని గడగ్ లో జరిగే జాతీయ సమైక్యత క్యాంపు కు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు గడగ్‌లో జరిగే జాతీయ సమైక్యత క్యాంపులో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలైన తెలంగాణ నృత్యాలు, ఆటపాటలతో క్యాంపుల్లో ఉత్సాహంగా పాల్గొంటారని తెలిపారు. మా కళాశాల గుర్తింపును దేశవ్యాప్తంగా విస్తృతం చేయడం పట్ల ప్రోగ్రాం ఆఫీసర్స్ ధామ్ సింగ్, యాదగిరి గౌడ్, రామ కృష్ణమూర్తి, రఘునందన్ కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

గ్రామ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి : ఎంపీడీవో వెంకట్ రాములు

కల్వకుర్తి మేజర్ న్యూస్ : గ్రామ సమస్యలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పరిష్కరించాలని ఎంపీడీవో వెంకట్ రాములు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పంచాయితీ అధికారితో కలిసి మాట్లాడారు, గ్రామాల్లోని త్రాగునీరు, పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రత్యేక అధికారుల సహకారంతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు, అదేవిధంగా ఇండ్ల ట్యాక్సులు వసూలు చేయాలని పేర్కొన్నారు, ఈ సమావేశంలో ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో అవసరమయ్యే వసతి, సౌకర్యాలను గుర్తించాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నారయణపేటటౌన్ మేజర్‌న్యూస్: నారాయణపేట జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలను అధికారులు పరిశీలించి వాటికి అవసరమైన మౌలిక వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాకు చెందిన అన్ని ప్రభుత్వ విభాగాలకు చెందిన అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఎప్పుడు వచ్చినా.. మొదటి విడతలో ఇక్కడ ఎన్నికల పోలింగ్ జరిగే ఆస్కారం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో అధికారులంతా జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లు తిరిగి, ఆయా కేంద్రాలలో ఏర్పాటు చేయాల్సిన వసతులను గుర్తించి తనకు రెండు రోజులలో నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అలాగే సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మక్తల్ నియోజకవర్గం లోని మాగనూరు, ఆత్మకూర్ లలో పోలింగ్ చాలా ఆలస్యం అయ్యిందని, ఈ ఎన్నికలలో మళ్ళీ పునరావృతం కాకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల బయట సీసీ కెమెరాలు అవసరమా? లేదా గుర్తించి తనకు తెలియజేయాలన్నారు. ఓటర్లు ఎక్కువగా ఉండి, పోలింగ్ ఆలస్యమయ్యే ప్రాంతాలలో అదనంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసుకునేలా తగిన ప్లాన్ చేసుకోవాలన్నారు. కాగా జిల్లాలో 22 వేల మంది కొత్త ఓటర్ల ను నమోదు చేయడంతో పాటు 11 వేల డబుల్ ఓట్లను తొలగించడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. మార్పులు చేర్పుల తర్వాత కొత్తగా ఎంతమంది ఓటర్లు ఉన్నారని ఒకసారి చెక్ చేసుకోవాలన్నారు. కోడ్ వచ్చిన మూడు రోజులలో సమస్యలన్నింటిని గుర్తించి నివేదిక ఇస్తే వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని ఆయన చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ సామాగ్రి రిసెప్షన్ కేంద్రం ఈ సారి మహబూబ్ నగర్ లో ఉంటుందని, పోలింగ్ కు ఏ ఏ సామాగ్రి కావాలో ఒకరోజు ముందుగానే రాసుకుని రిసెప్షన్ సెంటర్ కు చేరుకోవాలని, అక్కడ ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేసిన తర్వాత క్లియర్ గా అన్నిటిని చెక్ చేసుకుని పోలింగ్ కేంద్రాలకు తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. పార్లమెంట్ ఎన్నికల విధులకు అధికారులు, ఏ ఏ జిల్లాలకు వెళ్తారో ఇప్పుడే ఏం చెప్పలేమని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ ఈపార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ శాతాన్ని యాప్ ద్వారా తెలియజేయాలని సూచించిందని, అందుకు తగినట్లు ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు ఆ యాప్ ద్వారా పోలింగ్ శాతాన్ని నమోదు చేయాల్సి ఉంటుందని చెప్పారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఆ రోజు సాయంత్రం ఏడు గంటలకు పోలింగ్ శాతాన్ని ప్రకటిస్తామని, పోలింగ్ శాతం లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు తమ ఎపిక్ కార్డుల వివరాలను తెలియజేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల విధులకు సంబంధించి ఎలాంటి అనుమానాలున్నా నివృత్తి చేసుకొని పగడ్బందీగా ఎన్నికల విధులను నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం వీసి హాల్ లో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు తగ్గే అవకాశం ఉందని, ఎన్నికల విధులకు పోలీసు సిబ్బంది కూడా తక్కువగా ఉండే ఆస్కారం ఉందని ఆయన తెలిపారు.

వేధింపులపై ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎదుట కార్మికుల ఆందోళన

పాలమూరు మేజర్ న్యూస్ : టెండర్ అగ్రిమెంట్ గైడ్లెన్స్ ప్రకారం ఏజెన్సీ కాంట్రాక్టర్ కార్మికుల సంఖ్యను భర్తీ చేయకుండా మెడికల్ కళాశాల శుభ్రత భద్రత ఎలా సాధ్యమని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ మండిపడ్డారు.బుధవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మహబూబ్నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల లో పనిచేస్తున్న పారిశుద్ధ్య, సెక్యూరిటీ కార్మికులపై సాయి సెక్యూరిటీ ఏజెన్సీ వేధింపులు ఆపాలని అగ్రిమెంట్ ప్రకారం కార్మికుల సంఖ్యను పెంచాలని, పెండింగ్ వేతనం చెల్లించాలని, కార్మికుల జీతాలలో, పిఎఫ్ ఈఎస్ఐ చెల్లింపుల్లో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మహబూబ్నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎదుట కార్మికులు ఆందోళన చేపట్టి అనంతరం మెడికల్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ రమేష్ కి వినతి పత్రాన్నిఅందించారు.కార్యక్రమంలో యూనియన్ నాయకులు సురేష్ మెడికల్ కళాశాల కార్మికులు చిట్టెమ్మ జంగమ్మ సత్యమ్మ బాలమణి దేవమ్మ అనుసుయా సుజాత నాగమ్మ భాగ్యలక్ష్మి సువర్ణ మంజుల లక్ష్మి సంగీత శ్రీను సాయి ప్రకాష్ నరసింహా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సంఘటన స్థలాన్ని సందర్శించి ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం పెబ్బేరు మండలం తోమాలపల్లి నుంచి కొత్తకోట వెళ్తుండగా జాతీయ రహదారి 44 రాయినిపేట స్టేజి వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్న దృశ్యాన్ని చూసి వెంటనే తన కాన్వాయిని ఆపి సంఘటన స్థలాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ ప్రమాదంలో కొత్తకోట మండలం అప్పరాల గ్రామానికి చెందిన నరసింహ (45) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా రమేష్ అనే యువకుడికి కాలు విరిగింది. కాలు విరిగిన బాధితున్ని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని బంధువులు తెలియజేయడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆసుపత్రి వర్గాలకు సమాచారం అందించి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం ప్రమాదానికి జరిగిన కారణాలను ఆయన తెలుసుకోగా అప్పరాల గ్రామానికి చెందిన నరసింహ కుటుంబంతో సహా వనపర్తి మండలం నాగవరం గ్రామంలో బంధువుల పెళ్లికి వెళ్లి తిరిగి వస్తుండగా రాయినిపేట బస్ స్టాప్ వద్దకు రాగానే తాను ప్రయాణం చేస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి బస్ షెల్టర్ ను ఢీకొనడంతో నరసింహ అక్కడికక్కడే మృతి చెందాడని బంధువులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కల్వకుర్తి మేజర్‌న్యూస్: మధ్యలోభోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేసి ఏవో సరితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు 2023 నవంబర్‌నెల నుండి కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం అల్పాహారం బిల్లులు, పెండింగ్లో ఉన్నాయన్నారు, నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో కార్మికులు అప్పుల పాలు అవుతున్నారన్నారు, ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే బిల్లులు క్లియర్ చేయాలని లేకుంటే ఆందోళన ఉద్ధృతం చేస్తామన్నారు, ఎన్నికల కంటే ముందు సమ్మె చేపట్టిన మధ్యాహ్న భోజనం కార్మికులకు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పదివేల వేతనం చేస్తామన్నా హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ కల్వకుర్తి మండల అధ్యక్షురాలు అనురాధ, వెల్దండ మండల అధ్యక్షురాలు జహీదా, ఊరుకొండ మండల నాయకురాలు, వంగూరు మండల నాయకురాలు చంద్రకళ కల్వకుర్తి మండల ఉపాధ్యక్షురాలు నిర్మల, రేణుక, మల్లేశ్వరి శ్రీశైల లక్ష్మమ్మ, కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి, బాలస్వామి తదితరులు ఉన్నారు.

అయిజ పాఠశాల 40వ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో ఎగ్జిబిషన్ ఏర్పాటు

అయిజ మేజర్ న్యూస్ : ఐజ మండలంలోని ఒక పాఠశాలను ఏళ్ల తరబడి నడపడం అనేది ఒక ఛాలెంజింగ్ అలాంటిది ఒక ప్రయివేట్ పాఠశాలను 40 సంవత్సరాలుగా నడుపుతున్నారు అంటే నిజంగా ఒక యాజమాన్యం వారు ఎంతోమంది విద్యార్థులను ఆఫీసర్లుగా ఉన్నతమైన హోదాల్లో ఉంచారు. జీవిఆర్ఎమ్ పాఠశాల యాజమాన్యం వారు ఒక ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు అందులో చాలా మంది పూర్వ విద్యార్థుల అనుభవాలు అన్ని ఉంచారు.ఇలాంటి ప్రోగ్రామ్స్ వల్ల విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు పెరుగుతాయి అని పాటశాల ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్ అధ్యక్షుడు రమేష్ బాబు మహేంద్ర రవి వెంకటేష్ మల్లికార్జున్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఏర్వ సాయి యాదవ్

వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ : మండలపరిధిలోని కదుకుంట్ల గ్రామం లోని ఎస్సి కాలనీకి చెందిన మిద్దె వసంత గత రెండు నెలలుగా బ్లడ్, యూరిన్ ఇన్ఫెక్షన్, స్కిన్ ఎలర్జీ వివిధ అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతూ మృతి చెందింది. మృతురాలికి ఒక కుమారుడు మిద్దె క్రాంతి కుమార్ (7) 3వతరగతిసరస్వతి శిశుమందిర్ లోని విద్యాభ్యాసం చేస్తున్నాడు. ఈ విషయాన్ని కదుకుంట్ల గ్రామ మాజీ సర్పంచ్ గజ్జల గోవర్ధన్, నవ భారత్ యూత్ అధ్యక్షుడు విష్ణు ,సభ్యులు శివ యాదవ్ , నితిన్, శివ కుమార్ సాగర్, నరేష్, కృష్ణ కుమార్, భాస్కర్ వనపర్తి జిల్లా యువ నాయకుడు ఏర్వ సాయి ప్రసాద్ యాదవ్ కు తెలుపగా వెంటనే స్పందించి క్రాంతి కుమార్ కుటుంబానికి ఎల్లపుడు అండగా ఉంటానని రూ.5వేలు ఆర్థిక సాయం, క్వింటల్ బియ్యం అందజేశారు. ఏర్వ సాయి యాదవ్ వెంట టీమ్ ఎస్వీవై సభ్యులు సదుర్ల వినోద్ కుమార్, సురేష్ నాయుడు, శివ నాయుడు, యాదగిరి యాదవ్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవం

వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని సితార ఫంక్షన్ హాల్ లో బుధవారం ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ సభ్యులకు తినిపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్‌లను ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

గద్వాల మేజర్‌న్యూస్: ఆర్యవైశ్యులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ గురించి ఎన్నో ధర్నాలు ఎన్నో ఉద్యమాలు చేయడం జరిగింది. దీని ఫలితమే ఇప్పుడు మనకు లభించిందని ఆర్యవైశ్య నాయకులు అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన100 రోజులు కాకముందే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆమోదించడం చాలా సంతోషకరమైన విషయమని అందుకు కృతజ్ఞత భావంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి బుధవారం గద్వాలలోని పొట్టి శ్రీరాములు విగ్రహము దగ్గర పాలాభిషేకంతో వైశ్య సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు మేడిశెట్టి బాలస్వామి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కుళ్లిపోయిన మహిళ మృతదేహం లభ్యం

బల్మూర్(లింగాల) మేజర్‌న్యూస్: బల్మూర్ మండలంలోని మైలారం గ్రామ శివారులో కుళ్లిపోయిన మహిళ మృతదేహం లభ్యమైనట్లు బల్మూరు ఎస్సై బాలరాజు తెలిపారు. మృతురాలి వయసు సుమారు 40 ఏళ్లు ఉంటాయని, సదరుమహిళ పది రోజుల క్రితం మృతి చెందినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. ఈ మహిళను ఎవరైనా గుర్తిస్తే అచ్చంపేట, బల్మూర్ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని సూచించాలని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు. బల్మూర్ ఎస్సై సెల్ ఫోన్ నెంబర్ 8712657736, అచ్చంపేట సీఐ 8712657731, అచ్చంపేట డిఎస్పి 8712657730 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ ఘటనపై సీఐ రవీందర్ పర్యవేక్షణలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలరాజు తెలిపారు.

నర్వ మండలంలోని లిఫ్ట్ ఇరిగేషన్లకు 82.70 కోట్ల రూపాయల నిధులు విడుదల

- శష్యశ్యామలంగా మారుతున్న గ్రామాలు - ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు

నర్వ మేజర్ న్యూస్: మఖ్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి కృషికి ఫలితంగా బుధవారం రోజు మక్తల్ నియోజకవర్గంలోని సంగం బండ రిజర్వాయర్ దగ్గర ఏర్పాటు చేసిన ప్రజాదీవేన సభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మరియు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ వంశీచంద్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు %+%.మధుసూదన్ రెడ్డి,%+వీ=%. ముఖ్య అతిథులుగా హాజరై సంగంబండ ప్రాజెక్టు దగ్గర లోలెవల్ కెనాల్ అడ్డుగా ఉన్నటువంటి బండరాయి పగలగొట్టడానికి మరియు నిర్వాసిత గ్రామ ప్రజలకు పరిహారాన్ని చెల్లించడానికి నిధులు విడుదల చేయడానికి సానుకూలంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క స్పందించడం జరిగింది. మఖ్తల్ నియోజకవర్గంలోని నర్వ మండలంలో నూతనంగా జంగంరెడ్డిపల్లి,లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం 75.35.కోట్ల రూపాయల వ్యయంతో రూపకల్పన, ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మండలంలోని, దాదాపు 5నుంచి 7వేల ఎకరాల ఆయకట్టు అందుబాటులోకి వస్తుంది, జంగంరెడ్డిపల్లి, పాతర్ చేడ్, ఉందెకొడ్, గాజులయ్య తాండ, బుడ్డే గాని తాండ, కన్మనూరు, ఎక్లాస్ పూర్, నర్వ, రాజు పల్లి, గ్రామాలకు ఈ లిఫ్ట్ ద్వారా సాగునీరు అందుబాటులోకి వస్తుంది అని అన్నారు. చంద్రఘడ్ నాగిరెడ్డిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు సంబంధించిన మోటార్లకు 2కోట్ల రూపాయలు మంజూరు చేయడానికి హామీ ఇవ్వడం జరిగింది. నర్వ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయడానికి హామీ ఇవ్వడం జరిగింది. మన్నెవాగుపై గున్ముక్ల- యమునోని పల్లి దగ్గర కాజ్ వే నిర్మాణానికి 5.35. లక్షల రూపాయలు మంజూరు చేయడానికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ లిఫ్ట్ అనుమతులకు సానుకూలంగా స్పందించిన గౌరవ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి,ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కకి,పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి కి, మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ వాకిటి శ్రీహరి కి, నర్వ మండల ప్రజల తరఫున, మండల కాంగ్రెస్ పార్టీ తరఫున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ హర్ష వ్యక్తం చేశారు. నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, జగదభి రెడ్డి, బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి, నర్వ మండల ఉపాధ్యక్షులు శరణప్ప, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ నీరాజ్ తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయం హర్షనీయం

మక్తల్,మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించడం చాలా సంతోషదాయకం.గత కొన్ని సంవత్సరములుగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆర్యవైశ్య సంఘాలు ఎన్నో విధాలుగా ఎన్నోసార్లు పోరాటం చేసినారు, సీఎం చొరవతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచడమే కాకుండా, గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చిన మేరకు, మంత్రివర్గ సమావేశంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయుటకు నిర్ణయించి, ఆర్యవైశ్యుల చిరకాల కోరికను నెరవేర్చినందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ బుధవారం సంగబండ గ్రామానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరిలకు సంగంబండ వేదికగా ఆర్యవైశ్య సోదరులందరు పెద్ద ఎత్తున విచ్చేసి మంత్రులకు ఘన సన్మానం చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో మక్తల్ మండల అధ్యక్షుడు తాళంపల్లి అనిల్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప సర్పంచ్ కట్టా సురేష్, మక్తల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొరిసెట్టి భాస్కర్, మాగనూరు మండల ఉపసర్పంచ్ ఉదయ్ కుమార్,యువజన సంఘము అధ్యక్షులు వద్వాట్ వెంకటేష్,కొత్త సుజిత్, బిలకంటి నరసయ్య,మనసాని కిరణ్,చిగుళ్ల పల్లి రఘు,రంగనాథ్, స్వామి, తిరుపల్, రఘు మక్తల్ మండల మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘము,జక్లేర్ గ్రామ ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన లింగాల ఎంపీటీసీ వసుమతి

లింగాల ,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన లింగాల ఒకటవ వార్డు ఎంపీటీసీ వసుమతి మల్లేష్ బిఆర్ఎస్ కారు దిగి కాంగ్రెస్ పార్టీ గూటికి చేరారు. బుధవారం ఎంపీటీసీ వసుమతి మల్లేష్ దంపతులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పంచాన చేరడం మండలంలో తీవ్ర చర్చనీయంశమైంది. మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కొండలరావు, జ్ఞానేశ్వర్ రెడ్డి, లింగాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య ,ఉప్పరి శివ సమక్షంలో అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎంపిటిసి వసుమతి మల్లేష్ దంపతులను పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా చురుకుగా పాల్గొనే మల్లేష్ తన భార్య ఎంపిటిసి వసుమతితో కలిసి బిఆర్ఎస్ పార్టీని వీడడం ఆ పార్టీకీ ఊహించని పరిణామంగా ఎదురుదెబ్బగా మారింది.బిఆర్ఎస్ పార్టీకి నియోజకవర్గంలోనే కంచుకోటగా ఉన్న లింగాల మండలంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో బీటలు వారుతు మెజార్టీ తగ్గగా బిఆర్ఎస్ ను మండలంలో మరింత బలహీనపరచడానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాసరావు పావులు కలుపుతున్నారు.ఎమ్మెల్యే వంశీకృష్ణ సూచనల మేరకు మాజీ సింగిల్ అధ్యక్షులు శ్రీనివాసరావు రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్ట పరుచుటలో భాగంగా మండలంలోని ముఖ్యమైన కాంగ్రెస్ నాయకులతో సంప్రదింపులు జరుపుతూ పార్టీలో చేరికలకు తలుపులు తెరిచారు. ఇటీవలనే హైదరాబాదులో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో జడ్పిటిసి నేజమ్మ బిఆర్ఎస్ పార్టీని వీడి రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ పంచాన చెరారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ సూచనల మేర మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాసరావు పర్యవేక్షణలో కాంగ్రెస్ పార్టీలో చేరికలకు తేరా లేపడంతో మండలంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. కాంగ్రెస్ పార్టీతో అంతర్గతంగా ఎవరెవరు టచ్ లో ఉన్నారో క్షేత్రస్థాయిలో తెలుసుకుంటూ,వారు పార్టీని వీడకుండా చూడడంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నిమగ్నమయ్యారు.

అర్హులు ప్రతి ఒక్కరు ఓటుహక్కు పొందేలా చర్యలు చేపట్టాలి

గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఓటుహక్కు అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటుహక్కు పొందేలా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) అపూర్వ చౌహాన్ అన్నారు. బుధవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, ఓటుహక్కు పై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని, ఓటు ప్రాముఖ్యత తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టి చైతన్యం తేవాలని అన్నారు. ఈ నెల 17న (ఆదివారం) ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద బి ఎల్ ఓ లు అందులో అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా 18 సంవత్సరాల వయస్సు గల యువకులు, మహిళలు ఓటు హక్కు పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ పరిధిలో స్వచ్ఛతా ఆటోలు, శానిటేషన్ ఆటోల ద్వారా ప్రచారం చేయాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. అర్హత గల ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదయ్యేలా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. యువతీ యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని కోరారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో మున్సిపల్ కమిషనర్లు, డివిజనల్ పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

పలు వివాహ వేడుకలలో పాల్గొన్న జెడ్పిచైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జి సరిత

గద్వాల మేజర్‌న్యూస్: గద్వాలనియోజకవర్గ పరిధిలోని మల్దకల్, గట్టు, గద్వాల పట్టణంలోని, మండలాలలో జరిగిన పలు వివాహ వేడుకలలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితమ్మ హాజరై నూతన దంపతులకు అక్షింతలతొ అష్టైశ్వర్యాల సుఖ సంతోషాల అన్యోన్య దాంపత్య జీవితం కొనసాగాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ అక్షంతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట మధుసూదన్ బాబు,మాజీ ఎంపిపి గోవింద్, రామకృష్ణ పేదొడ్డి, గట్టు సత్యనారాయణ గట్టు క్రిష్ణమూర్తి,మాజీ సర్పంచ్ నరసింహులు, అరగిద్ద బాలకృష్ణ, నర్సప్ప,అంతంపల్లి ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

కల్వకుర్తి మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో 16 కులాల కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంతో బుధవారం కల్వకుర్తి పట్టణంలోని పాల మూరు చౌరస్తాలో ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ 16కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు, ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

బీడీ కూలి రేటు రూ.350లు పెంచాలి

- బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జె.ఎన్ దేవదానం

చిన్న చింతకుంట మేజర్ న్యూస్ : బీడీ కూలి పెంచాలి పాత కూలి అగ్రిమెంట్ ముగుస్తుంది బుధవారం మండల పరిధిలోని అప్పంపల్లి వస్తాద్ బీడీ కార్మికులతో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జె ఎన్ దేవదానం కార్మికులతో సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 16న చింతకుంటలో విస్తృత సమావేశం జరుగుతుందనీ వందలాదిమంది బీడీ కార్మికులు బీడీ కూలి. రూ 350 రూపాయలు పెంచాలని పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ సమావేశానికి మండలంలోని బీడీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కార్మికులు గొల్ల ఘట్టన్న విమలమ్మ వెంకటమ్మ హెూటల్ శ్రీను రాజన్ భీ కాజా మై నో ద్దిన్ తెలుగు అంజమ్మ కావలి ఆశమ్మ జి రాములు పాల్గొన్నారు.

గురుకులాల్లో హిందీ పోస్టులు మొత్తం భర్తీ చేయాలి

మక్తల్,మేజర్ న్యూస్: తెలంగాణ ప్రభుత్వం గురుకుల పాఠశాలలో హిందీ పోస్టులు మొత్తం భర్తీ చేయాలని 1:2 కు సెలక్ట్ అయిన గురుకుల టీజీటీ హిందీ అభ్యర్థులు మక్తల్ మండల కేంద్రంలో హెచ్.నర్సింహా,రాకేష్ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.గురుకుల నోటిఫికేషన్ లో 516 హిందీ పోస్టులు భర్తీ చేస్తాం అని కేవలం 422 పోస్టులు మాత్రమే 1: 1టీజీటీ ప్రోవిజినల్ హిందీ లిస్ట్ లో ప్రకటించారు.మిగితా 94 పోస్టులు ఖాళీగా ఉంచారు.దీని వల్ల 1:2 లో సెలక్ట్ అయిన అభ్యర్థులకు నష్టం జరుగుతుంది కావున ట్రిబ్ అధికారులు మెరిట్లో ఉన్న అభ్యర్థులకే మిగితా పోస్టులు భర్తీ చేయాలని కోరారు.అదేవిధంగా గురుకుల పాఠశాలలో నియామకాలకు ఒక అభ్యర్థికే రెండు,మూడు,నాలుగు ఉద్యోగాలు వచ్చాయి కావున పోస్టుల అవరోహణ క్రమంలో చేపడిటే 9200 ఖాళీలు భర్తీ అవుతాయని లేకపోతే సుమారు రాష్ట్ర వ్యాప్తంగా 2500 వరకు పోస్టులు బ్యాక్ లాగ్ అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.నిరుద్యోగుల బాధలు అర్థం చేసుకొని మొత్తం పోస్టులు భర్తీ చేసి అంధకారంలో ఉన్న మా కుటుంబాలలో వెలుగులు నింపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాధకిషన్,నరేష్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాదించాలి

నవపేట్ మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నవపేట్ లో 2023-24 విద్యా సంవత్సర పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశంలో ముఖ్యఅతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ అభిషేక్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.విద్యార్థులు ఇష్టంతో చదవాలి అని చదువుతోనే మన భవిష్యత్తు ముడి పడి ఉంది అని తెలిపారు.ఏ రంగంలో అయినా విద్య నే అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందము విద్యార్థులకు పరీక్ష సమయంలో పాటించవలసిన మెలకుల గురించి తెలియజేసి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

చిన్న చింతకుంట, మేజర్‌న్యూస్ మండలకేంద్రములోనీ సాందీప పాఠశాలలో బుధవారం స్వపరి పాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తరగతి గదుల్లో పాఠ్యాంశాలను చక్కగా బోధించారు. డిఇఓగా. ఎంఈఓ. ప్రిన్సిపాల్. ఉపాధ్యాయులుగా. 26 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.చక్కటి బోధన అందించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను పాఠశాల కరస్పాండెంట్ కాంతయ్య. ప్రిన్సిపాల్ కృష్ణయ్య. అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు. సుధాకర్. నవీన్. అశోక్. రేవతి. రాగిణి. కవిత ఫాతిమా. శ్రీలత. రేష్మ. అశ్విని. పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు

కల్వకుర్తి మేజర్ న్యూస్ : కల్వకుర్తి పట్టణంలో 11 రోజుల నుండి కొనసాగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. కల్వకుర్తిలోని 7 పరీక్షా కేంద్రాల్లో 1588 మంది విద్యార్థులకు 1475 మంది హాజరు కాగా 113 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ఎగ్జామ్స్ చీఫ్ సూపరిండెంట్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సురెంధర్ రెడ్డి తెలిపారు. చివరి రోజు కెమిస్ట్రీ, కామర్స్ పరీక్షలు నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు, పరీక్షలకు సహకరించిన కస్టోడియన్ , డివో, సిఎస్ వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, ఇన్విజిలేటర్లకు సురెంధర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయికి ఎదగాలి

- పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిజాముద్దీన్

కృష్ణ మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థికీ జీవితంలో అత్యంత కీలకమైన మలుపు పదవ తరగతితోనే ప్రారంభమవుతుంది, కావున ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నతస్థాయికి ఎదగాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిజాముద్దీన్ అన్నారు. బుధవారం మండలంలోని ముడుమాల్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులు 9వ తరగతి విద్యార్థులకు దిశ నిర్దేశం చేస్తూ వీడ్కోలుగా పలుకే ఈసందర్భం జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు పదవ తరగతి జీవితంలో తొలి మెట్టుఅని క్రమశిక్షణతో విద్యా విలువలను, మెలకువలను ఉపాధ్యాయుల నుండి నేర్చుకోవాలన్నారు. జరగబోయే పది పరీక్షలో విద్యార్థులు వంద శాతం మంచి ఫలితాలు సాధించి ,లక్ష్య సాధనతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులకు పాఠశాలకు,గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్, కవిత, రేణుక, ఆనంద, లక్ష్మీ, అపురూప,శివయోగి, విద్యార్థులు పాల్గొన్నారు.

కోటకొండ ఉప విద్యుత్ కేంద్రంలో అంతరాయం

నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్: నారాయణపేట మండలం కోటకోండలో ఉన్న ఉపవిద్యుత్ కేంద్రంలో గురువారం మధ్యాహ్నం 3 గంటల నుండి 6 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని గ్రామీణ ఏఈ సాయినాథ్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. కోరుకొండ ఉప విద్యుత్ కేంద్రంలో మరమ్మత్తు పనుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు. కావున ఈ ఉపవిద్యుత్ కేంద్రంపరిధిలోని కోటకొండ, తిర్మలాపూర్, బొమ్మన్‌పాడ్, బండగొండ, గనిమోనిబండ, ఊటకుంట తాండా, అభంగాపూర్ తదితర గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ కోరారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం

కృష్ణ మేజర్‌న్యూస్: మండలపరిధిలోని చేగుంట గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్ గా పవన్ కుమార్, పాఠశాల హెడ్ మాస్టర్‌గా మమత, డీఈవో గా ప్రతిభ, ఎంఈఓ గా భీమశంకర్, వీరితో పాటు 20మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, ఉపాధ్యాయులు సోమనాథ్ రెడ్డి ,శరణప్ప, సావిత్రి ,అర్చన, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని 21 వ వార్డులో నందిమల్ల నారమ్మ మృతి చెందింది. ఆ వార్డు కౌన్సిలర్ బి వెంకటేశ్వర్లు గారు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం తెలుపగా , వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మృతురాలి కుటుంబానికి రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్ , వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, మాజీ కౌన్సిలర్స్ కృష్ణబాబు, టిపిసిసి కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డివెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, బాలస్వామి, సురేష్‌లు నారమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు భరోసానిచ్చారు.

ఐజ మేడి కొండ రోడ్డు బాగు చెయ్యండి!

- ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నాం



ఐజ మేజర్ న్యూస్ : ఇప్పటికీ వందల మంది ప్రమాదాలకు గురై. ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యుల పెద్ద దిక్కును కోల్పోయి దుర్భస్తితి లో బ్రతుకు తున్నారు. నాయకులు ఎలక్షన్ టైంలో వేస్తాం అంటారు. జోగులాంబ గద్వాల అలంపూర్ నియోజక వర్గం ఐజ మండలంలో నీ మేదికొండ రోడ్డుపై చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు ఈరోజు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రజలు మాట్లాడుతూ ఎలక్షన్స్ టైం లో రోడ్డు వేసే బాధ్యత నాది అంటారు గెలిచిన తర్వాత.పట్టించుకోరు! మా తాలుకా లో సిగ్గు తప్పిన ప్రజా ప్రతినిధి లు చేతకాని నాయకులు వున్నారు. అందుకే మా పరిస్థితులు ఇలా దాపురించాయి. స్వంత డబ్బులతో రోడ్డు వేస్తాను అని చెప్పిన నాయకులు మా ప్రభుత్వం లేదు అంటూ తప్పించుకుంటున్నారు. దయచేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీరైనా బాధలను అర్థం చేసుకోని. మా యెక్క ఐజ నుండి మేడి కొండ మీదుగా. నాగల దీన్నే వరకు వెళ్ళే ఈ రోడ్డు ను బాగుచెయ్యలని. కోరుతూ చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు ఈ రోజు రోడ్డుపై వచ్చి ధర్నా చేపట్టి. ఇట్టి రోడ్డుపై స్పందించి రోడ్డు ను బాగుచెయ్యలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నీ మీడియా ద్వార కోరారు.

ఎస్సీ బాలికల బాలుర వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలి : కలెక్టర్ కోయ హర్ష

నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్: ఎస్సి బాలికల, బాలుర వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హల్ లో ఏర్పాటు చేసిన వసతి గృహాల వార్డెన్‌ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న ఎస్సి వసతిగృహాల్లో వంట గదులు, ఫ్లోరింగ్, మరుగుదొడ్ల మరమ్మతులు చేసి డ్రైనేజీలను ఏర్పాటు చేయాలన్నారు. వసతి గృహాలలో వసతి కల్పనకు సంబంధించిన ఫిర్యాదులు తనకు అందుతున్నాయని చెప్పారు. వార్డెన్లు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు క్యాస్ట్ సర్టిఫికెట్‌ల జారీ విషయంలో జ్ జాప్యం జరగకుండా, రెండు రోజులలో పెండింగ్‌లో ఉన్న సర్టిఫికెట్లను తహసిల్దార్ కార్యాలయం ద్వారా తీసుకోవాలన్నారు. విద్యార్థులకు అందించాల్సిన కాస్మొటిక్, ఇతర చార్జిలను వెంటనే అందించాలన్నారు ఈ సమావేశం లో జిల్లా అధికారి కన్యాకుమారి వసతి గృహాల వార్డెన్ లు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న అల్లంపూర్ ఎమ్మెల్యే విజేయుడు

ఇటిక్యాల మేజర్ న్యూస్: గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం సాతర్ల గ్రామంలో వాల్మీకి సోదరులు నిర్వహించిన రామాయణం రచించిన వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అలంపూర్ %మీూా% విజేయుడు పాల్గొన్నారు ఎమ్మెల్యే మాట్లాడుతూ రామాయణం అనే గ్రంధాన్ని రాసి న మహోన్నత వ్యక్తి వాల్మీకి అని నేటి తరం యువకులు రామాయణాన్ని చదవాలని అన్నారు. వారితో పాటు.మాజీ సర్పంచ్ వెంకటన్న గౌడ్. రామనాయుడు. వాల్మీకి సోదరులు మరియు వాల్మీకి యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అన్నాసాగర్‌లో తీవ్ర మంచి సమస్య

దామరగిద్ద మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అన్నా సాగర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా త్రాగటానికి మంచి నీళ్ళు లేక ప్రజలు వ్యవసాయ బోర్లను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ముందే ఎండలకాలం సమిపిస్తున్న కొద్ది మంచినీటి సమస్య మరింత జట్టిలమవుతుంది అధికారులు స్పందించి వెంటనే పైపులు, బోర్లు మరమ్మత్తు చేసి నీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మైసమ్మ దేవాలయంలో పూజలు చేసిన ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి

నవాబ్‌పేట మేజర్‌న్యూస్: నవాబ్‌పేట మండలపరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ సమీపంలో ఉన్న పర్వతాపురం మైసమ్మ దేవత అమ్మవారి వార్షిక 15వ వార్షిక మహోత్సవాలు ప్రారంభం కావడంతో అమ్మవారి సేవలలో మన్నే శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆరెస్ అధ్యక్షుడు మాడెమోని నర్సిములు యంపీపీ అనంతయ్య మధుసూదన్ రెడ్డి చైర్మన్ కృష్ణయ్య కార్యనిర్వహణాధికారి మధన్ ఈశ్వర్ రెడ్డి కృష్ణ గౌడ్ మానవులు నాయకులు కార్యకర్తలు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు.

ఎన్నికల విధులపట్ల పూర్తి అవగాహన అవసరం

- అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు

గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ : నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల వ్యయానికి సంబంధించిన విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి పూర్తి అవగాహన అవసరమని అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం గద్వాలలోని ఐడిఓసి సమావేశపు మందిరంలో ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, వివిటి, విఎస్‌టి, ఎంసిఎంసి, అకౌంటింగ్ టీం లకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా విధులు నిర్వహించే ఎన్నికల అధికారులకు శిక్షణకు సంబంధించి ఏమైనా అనుమానాలు ఉంటే నివృతీ చేసుకోవచ్చన్నారు. జిల్లా ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ తో పాటు ఇతర అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించిన ప్రచార పూర్తి ఖర్చులపై దృష్టి పెట్టాలన్నారు. ఎంసీఎంసీ కమిటీ ద్వారా అభ్యర్థి చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణాలు ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం వాటిని పరిశీలించి ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలన్నారు. వీడియో సర్వే లైన్స్ టీమ్స్ అభ్యర్థులకు సంబంధించిన ర్యాలీలు, సభలను చిత్రీకరించి అక్కడ వేదిక, కుర్చీలు, బ్యానర్లు, తదితర వాటికి ఖర్చు వివరాలను అకౌంటింగ్ టీం అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా ట్రేనర్ రమేష్ తో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ నరేష్, ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నోడల్ అధికారులు నియామకం : కలెక్టర్ రవి నాయక్

పాలమూరు మేజర్ న్యూస్ : రానున్న లోక్ సభ సాధారణ ఎన్నికలలో ఎన్నికల పనుల నిర్వహణకు భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ననుసరించి నోడల్ అధికారులను నియమించినట్లు కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు.నోడల్ అధికారులందరు వారి బాధ్యతలను, వారి పాత్రను తెలుసుకొని ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికలకు నియమించబడిన నోడల్ అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సుమారు 18 మంది జిల్లా అధికారులను నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. మ్యాన్ పవర్ మేనేజ్ మెంట్, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, మెటీరియల్ మేనేజ్ మెంట్,ట్రాన్స్పోర్ట్ మేనేజ్ మెంట్, కంప్యూటరైజేషన్, సైబర్ సెక్యూరిటీ, ఐ.టి.,స్వీప్,లా అండ్ ఆర్డర్,సెక్యూరిటీ ప్లాన్,ఈ.వి.యం. ల నిర్వహణ,ఎం.సి.సి.,ఎన్నికల వ్యయ పర్యవేక్షణ,బ్యాలెట్ పేపర్,పోస్టల్ బ్యాలెట్, ఈ.టి.పి.బి.ఎస్,కంట్రోల్ రూం.,సి.విజిల్,పిర్యాదులు స్వీకరణ,పోలింగ్ కేంద్రాల లో సౌకర్యాలు కల్పన,పోలింగ్ బృందాల సంక్షేమం, తదితర అంశాలపై నోడల్ అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు. నోడల్ అధికారులు తమకు కేటాయించిన విధులు జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,అదనపు ఎస్ పి రాములు,జడ్. పి. సి ఈ ఓ రాఘవేంద్ర రావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకువాలి - కలెక్టర్ కోయ హర్ష

నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ : వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుని ఎన్నికలు విజయవంతం అయ్యేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పార్లమెంట్ ఎన్నికల కొరకు నోడల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారులు రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలన్నారు. ఎ. డి. సర్వే వారు నారాయణపేట మక్తల్ నియోజకవర్గం రూట్ మ్యాప్ చేసుకోవాలని తెలిపారు. రిసెప్షన్ కేంద్రాలులో ఎన్నికల సామాగ్రి పంపిణీ జరుగుతుందని, మహబూబ్నగర్లో ఎన్నికల కౌంటింగ్ ఉంటుందన్నారు. ఎన్నికల పరిశీలకులు చెక్పోస్టులు తనిఖీ చేస్తారని తెలిపారు. ఎస్ డి సి గారు ఎం సి. సి రిపోర్టులు చూసుకోవాలని మహబూబ్నగర్ వాళ్లతో కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు. 28న ఎమ్మెల్సీ పోలింగ్ ఉంటుందని జెడ్పి సీఈవో చూసుకోవాలన్నారు. అడిషనల్ డిఆర్డిఏ కంట్రోల్ రూమ్ చూసుకోవాలన్నారు. జిల్లా ఫిషరీస్ అధికారి పోస్టల్ బ్యాలెట్లు చూడాలన్నారు ఆన్లైన్ యాప్ ఉంటుందని కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు.కోఆపరేటివ్ వాళ్ళు ఖర్చుల వివరాలు చూసుకోవాలని, రవాణా అధికారి వెహికల్స్ ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి వాహనాలు ఏర్పాటుచేయాలన్నారు. మార్చి 14 నాటికి అన్ని సిద్ధంగా ఉంచాలన్నారు. కెమెరాలను బిగించాలని వాహనాలకు జిపిఎస్ పెట్టాలన్నారు. ప్రతి సెక్టార్ కి ఒక బస్సు ఏర్పాటు చేయాలన్నారు. డి. పి. ఆర్. ఓ. ఎం. సి ఎం సి చూసుకోవాలి.వ్యవసాయ శాఖ వారు మెటీరియల్, మరియు శిక్షణ ఇవ్వాలని సిబ్బందికి ఎస్డిసీతో కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారి కొత్త ఎపిక్ కార్డ్స్ చూసుకోవాలని తెలిపారు. డిపిఓ అధికారి పోలింగ్ పార్టీ వాళ్లకు భోజనం పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాయాంకుమిట్టల్, అశోక్ కుమార్, ఎస్ డి సి రాజేందర్ గౌడ్, జెడ్పి సీఈవో, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కారు దిగి హస్తం గూటికి చేరినకౌన్సిలర్లు

కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

నాగర్‌కర్నూలు, మేజర్‌న్యూస్: నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలోని 7గురు బి,ఆర్,యస్‌పార్టీకి చెందినకౌన్సిలర్లు బుధవారం యం.ఎల్ సి,దామోదర్ రెడ్డి,యం.ఎల్.ఏ కూచుకుళ్ల రాజే ష్ రెడ్డి ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా పార్టీ లో చేరిన కౌన్సిలర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి న అభివృద్ధి ని చూసి పార్టీ లో చేరుతున్నట్లు తెలిపారు ఇక ముందు కూడా స్దానిక యం.ఎల్.ఏ రాజేష్ రెడ్డి తో కలసి పట్టణా నిమరింత అభివృద్ధి చేసేందుకు పని చేస్తామని వారు అన్నారు. బిఆర్ఎస్ కౌన్సిలర్లు 7 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు1 వవార్డ్ కౌన్సిలర్ అప్పల ఇంద్ర, 4వ వార్డ్ కౌన్సిలర్ జాజాల జ్యోతి, 7 వ వార్డ్ కౌన్సిలర్ కాకనూరి నాగమ్మ, 9 వ వార్డ్ కౌన్సిలర్ కొండూరు లలిత, 10 వ వార్డ్ కౌన్సిలర్ బాదం సునీత, 20 వ వార్డ్ కౌన్సిలర్ పద్మమ్మ, 19 వ వార్డ్ కౌన్సిలర్ బచ్చన్న యాదవ్ పార్టీలో చేరడం జరిగింది.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్,
అచ్చంపేట, టౌన్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్,
మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి,
కోడేరు, తాడూరు, పెదర
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456